# Department of Zoology

## Press Clippings

Medical Camp On 08.11.13

### ఆరోగ్య సమస్యలపై విద్యార్థులు

# అప్రమత్తంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సునీల్‌కుమార్

గుంటూరు(విద్య): ఆరోగ్య సమస్యల్ని విద్యార్థులు నిర్లక్ష్యం చేయరాదని ప్రముఖ వైద్యులు డాక్టర్ కిలారి సునీల్‌కుమార్ అన్నారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఆరోగ్య సంరక్షణపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సదస్సుకు ప్రిన్సిపల్ పుల్లారెడ్డి అధ్యక్షత వహించారు. నీరు అధికంగా తీసుకుంటే మూత్ర పిండాల వ్యాధుల్ని నివారించవచ్చునని చెప్పారు. చిన్న చిన్న ఆరోగ్యసమస్యల్ని నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల్ని సంప్రదించాలని విద్యార్థినుల్లో రక్తహీనత అధికంగా ఉంటుందని దీనివల్ల అనేక సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. ఈనేపథ్యంలో రక్తహీనతకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు, కార్యక్రమంలో మెడికల్ హెల్త్ కన్వీనర్ ఎం నిర్మలాదేవి, డాక్టర్ సి మాధవి, విజయలక్ష్మి, సిహెచ్ తులసీ,జ్యోతి, వెంకటేశ్వర్లు, రామరాజు, మైక్రోబయాజీ అధ్యాపకులు మాధవి, సుచరిత తదితరులు పాల్గొన్నారు.

## District level Inter Collegiate Competetions on 12.12.13

# మహిళా కళాశాలలో జిల్లాస్థాయి పోటీలు

### క్విజ్ పోటీల విజేత జేకేసీ కాలేజీ

### పేపర్ ప్రజెంటేషన్‌లో మాచర్ల డిగ్రీ కాలేజీకి ప్రథమస్థానం

13.12.13 సాక్షి




గుంటూరు ఎడ్యుకేషన్, న్యూస్‌లైన్: సాంబశివపేటలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం జిల్లా రిసోర్స్ సెంటర్–జంతుశాస్త్ర విభాగ సంయుక్త ఆధ్వర్యంలో 'మానవదేహం' అంశంపై క్విజ్, జన్యు సంబంధ వ్యాధులపై పోస్టర్ ప్రజెంటేషన్ జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. జేకేసీ కళాశాల విద్యార్థుల బృందం ప్రథమస్థానంలో నిలువగా, తెనాలి జేఎంజే కళాశాల బృందం ద్వితీయ, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (గుంటూరు) బృందం తృతీయ బహుమతి గెలుపొందారు. పోస్టర్ ప్రజెంటేషన్‌లో మాచర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రథమ, తెనాలి జేఎంజే కళాశాలకు ద్వితీయ, గుంటూరు జేకేసీ కళాశాలకు తృతీయ బహుమతి దక్కాయి. క్విజ్ సమన్వయకర్తగా జంతుశాస్త్ర విభాగ అధ్యాపకులు ఎస్.అంకమ్మరావు వ్యవహరించారు. మహిళా కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ సీహెచ్ పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## Guiding the student for National Competetions in Rangli



సాయికీర్తనను అభినందిస్తున్న ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ భ్రమరాంబ తదితరులు

# జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన సాయికీర్తన

## అంతర్ వర్సిటీ యువజనోత్సవాల్లో రంగోలిలో ప్రథమస్థానం

గుంటూరు(విద్య): అంతర్ యూనివర్సిటీల యువజనోత్సవాల్లో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని సాయికీర్తన రంగోలిలో ప్రథమ స్థానం సాధించినట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బీఎస్ భ్రమరాంబ తెలిపారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆమె మాట్లాడారు. ఈ నెల 19 నుంచి 23వ తేదీ వరకు బెంగళూరులో 29వ ఇంటర్ యూనివర్సిటీ యువజనోత్సవాలు సందర్భంగా పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా యూనివర్సిటీ స్థాయిలో అనేకమంది విద్యార్థులు పాల్గొనగా బీఎస్సీ మొదటి సంవత్సరం చదువుతున్న సాయికీర్తన మొదటి స్థానం సాధించారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా త్రీడీలో ఆమె ముగ్గువేసినట్లు తెలిపారు. సాయి కీర్తనకు వచ్చే ఏడాది ఫిబ్రవరి 18న న్యూఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఆహ్వానం అందినట్లు భ్రమరాంబ తెలిపారు. ఈ సందర్భంగా సాయికీర్తనను అధ్యాపకులు ముత్తారెడ్డి, దుర్గాప్రసాద్, కె సుజాత, శంకరశర్మ, ఈ రామరాజు అభినందించారు.

## Inaugaration of M.Sc Zoology on 23.07.2016

# మహిళా డిగ్రీ కళాశాలలో నూతన కోర్సుల ఏర్పాటు హర్షణీయం




మాట్లాడుతున్న వీసీ సాంబశివరావు

గుంటూరు(విద్య): ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నూతన కోర్సులు ప్రవేశపెట్టడం హర్షణీయమని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాయలం వీసీ ఆచార్య కేఆర్ఎస్ సాంబశివరావు అన్నారు. సాంబశివపేటలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈ ఏడాది నూతనంగా ప్రవేశపెట్టన పీజీ ఎంఎస్సీ జంతుశాస్త్రం కోర్సు ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏ ప్రభుత్వ కళాశాలలో లేని విధంగా నూతన కోర్సులు ఇక్కడ ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్ శశిబాల మాట్లాడుతూ మొత్తం 25 సీట్లు కౌన్సెలింగ్ ద్వారా భర్తీ అయ్యాయన్నారు. కార్యక్రమంలో జువాలజీ ఇన్‌చార్జీ తులసీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## Felicitation of Dr.Tulasi on Teacher's Day by Malabar Gold & Diamonds on 05.09.2016

# ఉపాధ్యాయులే సమాజ నిర్దేశకులు



వైద్యులు, ఉపాధ్యాయులను సత్కరిస్తున్న లయన్స్ సభ్యులు



ఉపాధ్యాయుడిని సత్కరిస్తున్న మలబార్ గోల్డ్ అధినేత

గుంటూరు ఎడ్యుకేషన్ : ఉపాధ్యాయులే సమాజ నిర్దేశకులని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ సి. బాలస్వామి పేర్కొన్నారు. కొరిటెపాడులోని శ్రీ రంగాచార్య స్మారక ఉన్నత పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ ఆఫ్ కేఎస్సార్, డీఎస్సార్ సంయుక్తంగా సత్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన బాలస్వామి మాట్లాడుతూ సమాజంలోని చీకట్లను పారదోలి విజ్ఞానమనే జ్ఞాన జ్యోతుల్ని వెలిగించేది ఉపాధ్యాయులేనని అన్నారు. వైద్య గురువులు డాక్టర్ ఏజే సాయి శంకర్, డాక్టర్ ఎస్. చక్రపాణి, పాఠశాల హెచ్ఎం ఎస్. లలిత, ఉపాధ్యాయులు డి. రాజ్యలక్ష్మి, ఎస్. విజయలక్ష్మిని సత్కరించారు. లయన్స్ క్లబ్ పీఆర్వో విజయ్‌చంద్, ఏపీ, తెలంగాణ రాష్ట్రాల లయన్స్ గవర్నర్ల ఫోరం చైర్మన్ నూతలపాటి వీర ప్రకాశరావు, మాజీ గవర్నర్ జేపీ వెంటేశ్వర్లు, కేఎస్సార్ క్లబ్ అధ్యక్షుడు గవిని ఆది శేషయ్య, కార్యదర్శి వై. సురేష్ చంద్, డీఎస్సార్ క్లబ్ అధ్యక్షుడు డి. ఫణి కిశోర్, డి. రాకేష్, రీజియన్ చైర్మన్లు రవి, రాజేంద్రప్రసాద్, మెల్విన్ జోన్స్ అధ్యక్షుడు మండవ శ్యామ సుందరరావు పాల్గొన్నారు.

### ఉన్నత విలువలతో బోధించాలి

గుంటూరు ఎడ్యుకేషన్ : మారుతున్న సాంకేతిక పద్ధతులకు అనుగుణంగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు బోధించాలని మలబార్ గోల్డ్ అధినేత అబ్దుల్ వహాబ్ నసీమ్ ఖాన్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సంస్థ తరపున కిట్స్, సెయింట్ మేరీ ఇంజినీరింగ్ కళాశాలలు, పెదనందిపాడు మండల పరిషత్ ఎలిమెంటరీ పాఠశాల, గుంటూరు ఆర్వీఆర్ బీఈడీ కాలేజీల్లో ఉపాధ్యాయులను బుధవారం ఘనంగా సన్మానించారు. అబ్దుల్ వహాబ్ నసీమ్ ఖాన్ మాట్లాడుతూ తమ సంస్థ విద్యకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పారిశ్రామిక వేత్తలు, వ్యాపారులు, పూర్వ విద్యార్థులు విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈసందర్భంగా 12 మంది ఉపాధ్యాయుల్ని సత్కరించారు.

## BIOSPARK-2016, District Level Inter Institute Competitions in Biological Science on 16.12.16

# బయోస్పార్క్ ఆల్‌రౌండ్ విజేతగా మహిళా కళాశాల



విజేతలకు బహుమతులు అందజేస్తున్న అధ్యాపక బృందం

గుంటూరు విద్య, న్యూస్ టుడే : ప్రభుత్వ మహిళా కళాశాల బయలాజికల్ సైన్స్, జిల్లా వనరుల కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో మహిళా కళాశాలలో బయోస్పార్క్ పేరుతో శుక్రవారం జిల్లాస్థాయి క్విజ్, వక్తృత్వ, వ్యాసరచన, చిత్రలేఖనం, రంగోలీ పోటీలు నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాలనుంచి తొమ్మిది కళాశాలలనుంచి విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలు అంశాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో విజేతలకు కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ సిహెచ్. పుల్లారెడ్డి చేతులమీదుగా బహుమతులు ప్రదానంచేశారు. పోటీల్లో ఆల్‌రౌండ్ విజేతగా ప్రభుత్వ మహిళా డిగ్రీకళాశాల నిలిచిందని ఈసందర్భంగా పుల్లా

**Workshop on Preparation of Aquarium and Fish food for students of Certificate course " Aquarium Fishes & Management" on 2.2.17**

## చేపల పెంపకంలో జాగ్రత్త అవసరం



మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ అనురాధ

**మల్లికార్జునపేట, న్యూస్‌టుడే:** చేపల పెంపకం, వాటి యాజమాన్య పద్ధతులపై ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం కార్యశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ అనురాధ విద్యార్థులకు పలు సూచనలు అందించారు. అక్వేరియంను ఎలా తయారు చేసుకోవాలి, ఎటువంటి ఆహారం వేయాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలను వివరించారు. కార్యశాలలో అధ్యాపకులు సీహెచ్.తులసి, హనుమంతరాజు, రామరాజు, వెంకటేశ్వర్లు, సౌజన్య విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనాడు దినపత్రిక కావలసిన వారు ఈ ఫోన్ నెంబరను సంప్రదించగలర

## మహిళా కళాశాలలో అక్వేరియం యాజమాన్యంపై వర్క్‌షాప్



**వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ బి.అనూరాధ**

గుంటూరు ఎడ్యుకేషన్ : అక్వేరియం యాజమాన్య పద్ధతులపై సాంబశివపేటలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం కళాశాల జంతుశాస్త్ర విభాగ ఆధ్వర్యంలో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు అక్వేరియం నిర్వహణ, ఎటువంటి చేపలను పెంచాలనే విషయాలపై జంతుశాస్త్ర విభాగాధిపతి సీహెచ్ తులసి, అధ్యాపకులు హనుమంతరాజు, ఇ.రామరాజు, యు.వెంకటేశ్వర్లు, సౌజన్య అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ బి.అనూరాధ మాట్లాడుతూ అక్వేరియం సర్టిఫికెట్ కోర్సు ప్రవేశపెట్టేందుకు గల అవకాశాలపై వర్క్‌షాప్ నిర్వహించామని తెలిపారు. ప్లాస్టిక్ బాటిళ్లలో అక్వేరియం తయారు చేయడం, వాటిలో చేపలను వేసి తగు మోతాదులో గాలి వెళ్లేందుకు పైపు అమరికను ప్రయోగాత్మకంగా వివరించారు.

# అక్వేరియంలో చేపల పెంపకం ద్వారా స్వయం ఉపాధి

గుంటూరు(విద్య): అక్వేరియంలో చేపల పెంపకం ద్వారా స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకోవచ్చునని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బీ అనురాధ తెలిపారు. కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన సదస్సులో ఆమె మాట్లాడారు. అక్వేరియంలో చేపల్ని చూస్తూ ఉంటే అనేక మానసిక వ్యాధులు దూరం అవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జంతు శాస్త్రం విభాగాధిపతి సీహెచ్ తులసీ, అధ్యాపకులు హనుమంతరాజు, రామరాజు, యూ వెంకటేశ్వర్లు, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

**Exhibition with paintings in valedictory of Certificate course on "Introduction to Visual Arts" on 20.03.2017**



## సర్టిఫికెట్ కోర్సులతో ఉపాధి

**ప్రజాశక్తి-గుంటూరు అర్బన్**

సర్టిఫికెట్ కోర్సులు ఉపాధి అవకాశాల కల్పనకు, కంప్యూటర్ గ్రాఫిక్స్‌లలో రాణించడానికి తోడ్పాటు నందిస్తాయని ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్.శశిబాల తెలిపారు. సాంబశివపేటలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో సోమవారం చిత్రలేఖనం కోర్సు ముగింపు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ నూతన విద్యాసంవత్సరంలో ఇంట్రడక్షన్ ఆఫ్ విజువల్ ఆర్ట్స్ సర్టిఫికెట్ కోర్సును రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్రారంభించామని తెలిపారు. చిత్రలేఖనంలో ఆర్.వినోద్ చౌదరి విద్యార్థులకు రెండునెలల పాటు కోర్సులో శిక్షణ అందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు అనురాధ, సిహెచ్.తులసి, రామరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## Orientation to First years & Appreciation to Semester Toppers on 31.07.17

# ప్రభుత్వ మహిళా కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

**కార్పొరేషన్ :** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నూతనంగా కళాశాలలో చేరిన విద్యార్థినులకు స్వాగత కార్యక్రమం నిర్వహించినట్లు విభాగాధిపతి సిహెచ్.తులసి తెలిపారు. శనివారం జరిగిన కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ సిహెచ్. పుల్లారెడ్డి మాట్లాడుతూ కళాశాలలో జంతు శాస్త్ర విభాగం అనుబంధంగా 350 మంది విద్యార్థినులు ఉన్నారన్నారు. జంతు శాస్త్రవిభాగంలో ఇంత మంది విద్యార్థినులు చేరడం అభినందనీయమన్నారు. విద్యార్థినులు సీనియర్, జూనియర్‌లనే తారతమ్యాలు లేకుండా విద్యనభ్యసించాలని సూచించారు. జూనియర్లకు సీనియర్లు మార్గదర్శకులుగా వ్యవహరించాలన్నారు. విభాగాధిపతి తులసి మాట్లాడుతూ డిగ్రీతో పాటుగా కెరీర్ గైడెన్స్‌ని కళాశాలలో అందిస్తామన్నారు. వేసవి కాలంలో పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సెమిస్టర్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు ఎంఎస్సీలో యు.శ్రీవాణి, యామిని, రామ కోటేశ్వరి, డిగ్రీలో యు.దివ్య, పావని, మానుషా, శిరీష, మేఘన, చందన, పావని, స్పందన, జ్యోతి,స్వాతి, కుమారి, ప్రమీలాలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో జంతు శాస్త్ర విభాగం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థినులను అభినందిస్తున్న అధ్యాపకులు

## Faculty Training Workshop on Molecular Biology Techniques in collaboration with HIMEDIA Labs from 23.8.17 to 24.8.17

### ప్రభుత్వ మహిళా కళాశాలలో మాలిక్యులర్ బయాలజీపై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డాక్టర్ శశిబాల

**కార్పొరేషన్ :** మాలిక్యులర్ బయాలజీ టెక్నిక్స్‌పై గురువారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్.శశిబాల తెలిపారు. ఈ సందర్భంగా శశిబాల మాట్లాడుతూ యూజీసీ, బయాలజీ అసోసియేషన్, హైమీడియా ల్యాబ్ సహకారంతో అవగాహన సదస్సుని నిర్వహిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉన్నత విద్యలో సిబీసిఎస్ పద్ధతిని ప్రవేశపెట్టిందని, దీనికి అనుగుణంగా రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలు డిగ్రీ 3వ సంవత్సరంలో 5వ సెమిస్టర్‌లో జంతు సంబంధ బయోటెక్నాలజీని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. మాలిక్యులర్ బయాలజీ టెక్నిక్‌లకు సంబంధించి అవగాహన సదస్సులో డాక్టర్ కె.సుచరిత, విజయశ్రీ, ప్రమీల, గీతాంజలి, డాక్టర్ సిహెచ్.తులసి వివరించారని చెప్పారు. బయాలజీ అసోసియేషన్ కన్వీనర్ డాక్టర్ తులసి, హై మీడియా ల్యాబ్ రీజనల్ ఆఫీసర్ వేణుగోపాల్, జోనల్ ఆఫీసర్ రవీంద్ర పాల్గొన్నారు.

## Exhibition on Aquaculture Models prepared by students on 18.10.17

### మత్స్య పరిశ్రమలో నూతన పద్ధతులపై ప్రదర్శన



విద్యార్థినులు రూపొందించిన చేపలు పట్టుకునే వలల నమూనా

గుంటూరు ఎడ్యుకేషన్: సాంబశివపేటలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జువాలజీ విభాగం ఆధ్వర్యంలో మత్స్య పరిశ్రమలో వినియోగించే వివిధ వస్తువులు, నూతన పద్ధతులపై ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థినులు చేపలు పట్టుకునేందుకు వినియోగించే వలలు, పడవల నమూనాలను స్వయంగా తయారు చేసి ప్రదర్శించారు. చేప పిల్లలను ఉత్పత్తి చేసే కేంద్రాలను గురించి వివరించారు. ప్రదర్శనలో కళాశాల విద్య ఆర్జేడీ ఎం. ప్రసాదరావు, కళాశాల ప్రిన్సిపల్ సీహెచ్ పుల్లారెడ్డి, జువాలజీ విభాగాధిపతి సీహెచ్ తులసి, ఏఎన్‌యూ జువాలజీ విభాగాధిపతి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## BIOSPARK , Inter Collegiate Biology fest on 09.2.18

### ఉత్సాహంగా బయోస్పార్క్ జిల్లా స్థాయి పోటీలు




ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినులకు బహుమతి అందజేస్తున్న ప్రిన్సిపల్ పుల్లారెడ్డి తదితరులు

గుంటూరు ఎడ్యుకేషన్: సాంబశివపేటలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బయోస్పార్క్ జిల్లాస్థాయి పోటీలు శుక్రవారం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 12 కళాశాలల నుంచి విద్యార్థులు పోటీపడ్డారు. ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్.పుల్లారెడ్డి, జిల్లా వనరుల కేంద్రం ప్రతినిధి శంకర శర్మ, వీరయ్య చౌదరి, యు.వెంకటేశ్వర రావు పర్యవేక్షణలో క్విజ్, వక్తృత్వం, స్పెల్‌బీ, ట్రెజర్ హంట్, మత్స్య పరిశ్రమ మోడల్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. క్విజ్ పోటీలో ప్రభుత్వ మహిళా కళాశాల, టీజేపీఎస్ కళాశాల, జేఎంజే కళాశాల (తెనాలి) విద్యార్థి బృందాలు తొలి మూడు స్థానాల్లో నిలిచారు. స్పెల్‌బీలో జ్యోత్స్న (ప్రభుత్వ మహిళా కళాశాల-గుంటూరు), ప్రియదర్శిని (టీజేపీఎస్ కళాశాల), సంగీత (హిందూ కళాశాల), ట్రెజర్ హంట్‌లో అనూజ్య జేఎంజే కళాశాల (తెనాలి), నరేంద్రరెడ్డి (హిందూ కళాశాల), ప్రత్యూష (ప్రభుత్వ మహిళా కళాశాల), మత్స్య పరిశ్రమ మోడల్ పోటీలో సాయి విజయ్ (ఎస్సార్‌కేఆర్ కళాశాల-మాచర్ల), బాజశ్రీ (ప్రభుత్వ మహిళా కళాశాల), తారానాయక్ తొలి మూడు స్థానాలు సాధించారు. అనంతరం జంతు శాస్త్ర విభాగాధిపతి సిహెచ్.తులసి రూపొందించిన మాన్యుస్క్రిప్ట్ మ్యాగజైన్‌ను ఆవిష్కరించారు.

workshop on Aquarium & Water fountain preparation on 28.02.18



శిక్షణ పొందిన విద్యార్థినులతో ప్రసాదరావు

## అక్వేరియం తయారీతో స్వయం ఉపాధి

ప్రజాశక్తి-గుంటూరు

ఆక్వేరియంలో అలంకరణ, చేపల పెంపకంతో ప్రత్యేక స్వయం ఉపాధి కల్పన అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల విద్య ఆర్‌జెడి ప్రసాదరావు పేర్కొన్నారు. ఆక్వేరియం తయారీ, అందులో చేపల పెంపకంపై ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజిలో జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్‌జెడి ప్రసాదరావు పాల్గొని ప్రసంగించారు. ప్రిన్సిపల్ సిహెచ్ పుల్లారెడ్డి, జంతుశాస్త్ర విభాగాధిపతి సిహెచ్ తులసి మాట్లాడుతూ వృత్తి నైపుణ్యంతో కూడిన అనేక శిక్షణా కోర్సులు కళాశాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. మూడు నెలల కాల వ్యవధి గల కోర్సులను విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. ఆక్వేరియం ప్రతి ఇంట్లో ఉండటం వల్ల బిపి సాధారణంగా ఉంటుందని, చిన్న పిల్లల్లో జ్ఞాపకశక్తి పెరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో విద్యార్థినులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

Art Exhibition by Sri.E.Rama Raju with his creations on 9.3.18

సాక్షి
గుంటూరు
20/

20 / స్థానికం

# కళాద్భుతం



మాట్లాడుతున్న నన్నపనేని రాజకుమారి

గుంటూరు సాంబశివపేటలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల బోటనీ విభాగ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పెయింటింగ్, హ్యాండ్‌క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ విశేషంగా ఆకట్టుకుంది. అధ్యాపకురాలు సుధారాణి భారతీయ సాంస్కృతిక, జీవన విధానం, కవులు, సంగీత విద్వాంసులు, మహిళా స్వేచ్ఛ, స్త్రీలపై వేసిన చిత్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే జువాలజీ అధ్యాపకుడు ఇ.రామరాజు బియ్యంపు గింజపై మహానేత వై.ఎస్. రాజశేఖర రెడ్డి, తాజ్‌మహల్ వంటి చిత్రాలను గీశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి మాట్లాడుతూ విద్యార్థినులు విద్యతో పాటు కళల్లోనూ రాణించాలని సూచించారు. మార్కులు, డిగ్రీలు కోసమే కాకుండా విజ్ఞాన సముపార్జన కోసం చదవాలని తెలిపారు. బోటనీ అధ్యాపకురాలు కె.సుధారాణి గీసిన చిత్రాలను తిలకించి ఆమెలోని ప్రతిభను మెచ్చుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్.పుల్లారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ అనూరాధ, బోటనీ విభాగాధిపతి భాస్కరరావు, డాక్టర్ ఉమా నిశ్చల్, డాక్టర్ టి.రాజరాజేశ్వరి పాల్గొన్నారు.

-గుంటూరు ఎడ్యుకేషన్



ఆకట్టుకున్న పెయింటింగ్స్





హాజరైన విద్యార్థినులు

## One Day Awareness workshop on Foldscope Assembly and Usage at Govt. College for Men, Srikakulam on 28.6.18 by Dr.Ch.Tulasi

గురువారం 28 జూన్ 2018

### 'ఫోల్డ్ స్కోప్'పై కార్యశాల

కలెక్టరేట్ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఫోల్డ్ స్కోప్ (లోకాస్టు మైక్రోస్కోప్) పరికరానికి సంబంధించిన విస్తృత ప్రయోజనాలను అధ్యాపకులకు అవగాహన కల్పించేందుకు ఒక్కరోజు కార్యశాల నిర్వహించనున్నట్లు ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం.బాబురావు తెలిపారు. ప్రభుత్వ పురుషుల కళాశాలలోని ప్రిన్సిపల్ ఛాంబర్‌లో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ జ్ఞానం ఇవ్వడమే కాదు, జ్ఞానాన్ని పరిశీలించడానికి కావలసిన పరికరాలు తయారు చేయాలన్న ప్రధాన ఉద్దేశంతో ఈ కార్యశాల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా నైర వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. పి.వి.కృష్ణయ్య, రిమ్స్ డైరెక్టర్ ఎ.కృష్ణవేణి, అసోం కేంద్రీయ విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ అసోసియేట్ ప్రొ. డా.ఎన్.లింగరాజు హాజరవుతారన్నారు. కార్యక్రమంలో కార్యశాల కన్వీనర్ ఎం.ప్రదీప్, వైస్‌ప్రిన్సిపల్ జి.లచ్చన్న, అధ్యాపకులు డా. ఎస్.ఎస్.ఎస్.స్వామి, రేఖ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రం విడుదల చేస్తున్న ప్రిన్సిపల్ డా. ఎం.బాబురావు తదితరులు

## Faculty Orientation Workshop on "Foldscope Assembly and Usage" sponsored by Department of Biotechnology (DBT), Government of India on 13.07.2018 at Government College for Women(A) , Guntur

### సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి

కళాశాల విద్య ఆర్జేడీ ప్రసాదరావు

గుంటూరుఎడ్యుకేషన్: సాంబశివపేటలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జంతుశాస్త్ర విభాగ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కళాశాలలకు చెందిన జీవశాస్త్ర అధ్యాపకులకు శుక్రవారం ఫోల్డ్‌స్కోప్‌పై వర్క్‌షాప్ నిర్వహించారు. కళాశాల విద్య ఆర్జేడీ ఎం.ప్రసాదరావు మాట్లాడుతూ కాలానుగుణంగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాల్సిన అవసరముందన్నారు. ఫోల్డ్‌స్కోప్‌పై శిక్షణ కల్పించేందుకు ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌లో పాల్గొన్న అధ్యాపకులు విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు.

ఫోల్డ్‌స్కోప్‌తో ప్రయోజనాలెన్నో..

జంతుశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సీహెచ్ తులసి మాట్లాడుతూ ఫోల్డ్‌స్కోప్ అనేది చిన్న మైక్రోస్కోప్ అని, దీనిని మనం వాడే సెల్‌ఫోన్‌కు అనుసంధానం చేసి కంటికి కనిపించని సూక్ష్మజీవులను 1,400 రెట్లు పెద్దవిగా చేసి ఫొటోలు వీడియోలు తీసుకోవచ్చన్నారు. మడత పెట్టి పర్సులో పెట్టుకుని ఎక్కడికైనా తీసుకెళ్లే వీలుందని వివరించారు. ఫోల్డ్‌స్కోప్‌పై ఢిల్లీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ దేశ వ్యాప్తంగా 347 మంది అధ్యాపకులను ఎంపిక చేసి శిక్షణ కల్పించారని, మన రాష్ట్రంలో ఫోల్డ్‌స్కోప్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన ఆరు విద్యాసంస్థల్లో ప్రభుత్వ మహిళా కళాశాల ఒకటని తెలిపారు. మన దేశానికి చెందిన బయో మెడికల్ సైన్స్ నిపుణుడైన మను ప్రకాశ్ ఫోల్డ్‌స్కోప్‌ను కనుగొన్నారని, ఆయన ప్రస్తుతం అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో పనిచేస్తున్నారని వివరించారు. వర్క్‌షాప్‌లో కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఆర్.భాస్కరరావు, ఐక్యూ ఏసీ కో-ఆర్డినేటర్ కె.విజయబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.



డాక్టర్ సీహెచ్ తులసి

## Foldscope Orientation workshop at Sri Durga Malleswara Siddardha Mahila Kalasala(A), Vijayawada on 17.7.18

# Workshop on Fold Scope held



Resource persons Dr Ch Tulasi Mastanamma and Dr STV Raghavamma along with the director and principal of Siddhartha Mahila Kalasala at a workshop on Fold Scope

OUR BUREAU

**Vijayawada:** The Life Sciences department of Siddhartha Mahila Kalasala organised a national workshop on 'Fold Scope' on the college premises here on Tuesday.

Dr Ch Tulasi Mastanamma of Government Women's College, Guntur and Dr STV Raghavamma of Chalapathi Institute of Pharmaceutical Sciences were the resource persons of the workshop.

Addressing the gathering, Dr Tulasi Mastanamma said that microscope was costly and heavy, whereas the Fold Scope was very handy and cost effective. She said that the performance of fold scope was better than the microscope and said that the image of the slide through fold scope can be seen 1400 times bigger than the original image of the slide. She said that the size of the fold scope will fit in the palm and can be carried to any place and take a fresh slide for testing unlike olden days that one has to carry the slides to the lab.

Slides of Pani Puri and Butter Milk were taken and tested under the fold scope and found the various bacteria and other harmful things present in it.

College director Dr T Vijayalakshmi, principal Dr M Nalini, Life Sciences convener V Bhagya Lakshmi, Zoology department faculty Dr K Lakshmi and others were present.

HANS INDIA Wed, 01 August 2018 epaper.thehansindia.com/c/30794800

### ఫోల్డ్‌స్కోప్‌తో సులువుగా కణాల అధ్యయనం



డాక్టర్ తులసి

లబ్బీపేట(విజయవాడతూర్పు): నూతన సూక్ష్మదర్శిని ఫోల్డ్‌స్కోప్‌తో కణాలను, జీవులను అధ్యయనం చేయడం ఎంతో సులువుగా ఉంటుందని గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాల జంతుశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ తులసి అన్నారు. మహాత్మాగాంధీరోడ్డులోని సిద్ధార్థ మహిళా కళాశాల జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సోమవారం ఫోల్డ్‌స్కోప్ సూక్ష్మదర్శినిపై అవగాహన సదస్సు జరిగింది. తులసి మాట్లాడుతూ ఫోల్డ్‌స్కోప్ ఆవిష్కర్త భారతీయుడేనన్నారు. కాన్పూర్ ఐఐటీ నుంచి అమెరికా హార్వర్డ్ విశ్వ విద్యాలయం వరకూ ఎలా చేరుకున్నారో వంటి స్ఫూర్తిదాయకమైన విషయాలను వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న సంయుక్త సూక్ష్మదర్శిని ఏదైనా సూక్ష్మజీవిని, కణాలను 100, 400, 1000రెట్లు పెద్దవిగా చూసే అవకాశం ఉందన్నారు. కానీ నూతన సూక్ష్మదర్శిని ఫోల్డ్‌స్కోప్‌తో 1400 రెట్లు పెద్దవిగా చూడవచ్చునన్నారు. ఫోల్డ్‌స్కోప్ అసెంబుల్ చేసే విధానం, దానితో కణాలను అధ్యయనం వంటి అంశాలను విద్యార్థినిలకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నళిని తదితరులు పాల్గొన్నారు.

## Orientation to First year students and Appreciation to Semester Toppers on 2.8.18

# అంకితభావంతో విద్యను అభ్యసించాలి

గుంటూరు(విద్య), ఆగస్టు 2: విద్యార్థినులు కళశాలలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని అంకిత భావంతో విద్యను అభ్యసించాలని ప్రభుత్వమహిళా డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ ఆర్ భాస్కరరావు సూచించారు. డిగ్రీ ప్రథమ, పీజీ (జంతుశాస్త్రం) విద్యార్థినులకు గురువారం మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఏ కళాశాలలో కూడా యూజీ, పీజీ కోర్సుల్లో ఇంతమంది విద్యార్థులు లేరని, 350 మంది ఇక్కడ విద్యాభ్యాసం చేస్తున్నారని వివరించారు. కళాశాలపై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా అధ్యాపకులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జంతుశాస్త్ర విభాగాధిపతి సిహెచ్ తులసి తదితరులు పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాలకు సంబంధించి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులకు సర్టిఫికెట్లు అందజేశారు.




సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థినులతో ఇన్‌చార్జి ప్రిన్సిపల్ భాస్కరావు

## Dr.Ch.Tulasi, I/c of dept. of Zoology received State Best Teacher Award from Hon'ble Chief Minister of Andhra Pradesh Sri. Nara. Chandrababu Nadu garu on 5.9.2018 on occasion of Teacher's Day Celebrations



# పండగలా గురుపూజోత్సవం

## Organised Foldscope workshop for faculty and students at SRR Government College (A) 'Vijayawada on 04.10.18



సాక్షి 24/7 అమరావతి

శుక్రవారం 5-10-2018

GREATER AMARAVATHI

గరిష్ఠం 32.0 / కనిష్ఠం 23.0

# సైన్స్‌పై ఆసక్తి పెంపొందించుకోండి

● అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సి.హెచ్.తులసి

మధురానగర్( విజయవాడ సెంట్రల్ ): సైన్స్ జీవితంలో ఒక భాగమని సైన్స్‌తోనే అభివృద్ధి సాధ్యమని విద్యార్థులు సైన్స్‌పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని గుంటూరు ఉమెన్స్ ప్రభుత్వ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సి.హెచ్.తులసి పిలుపునిచ్చారు. స్థానిక మాచవరం ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యూజీసీ సహకారంతో డిపార్ట్‌మెంట్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ ఆధ్వర్యంలో గురువారం ఫోల్డ్ స్కోప్- అసెంబ్లీ అండ్ యూసేజ్ అనే అంశంపై ఒక్కరోజు నేషనల్ వర్క్‌షాప్ జరిగింది. కార్యక్రమంలో ఆమె ముఖ్య వక్తగా పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఫోల్డ్ స్కోప్‌ను అతి తక్కువ ఖర్చుతో ఏ ప్రదేశంలోనైనా వినియోగించే విధానాన్ని, సూక్ష్మజీవులను గుర్తించుటకు అధ్యయనం చేయు విధానం గురించి విద్యార్థులకు ప్రయోగాత్మకంగా వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెలగా జోషి మాట్లాడుతూ విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీసి వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ప్రతీ విద్యార్థి సైంటిస్టుగా తయారై దేశానికి సేవలు అందించాలని సూచించారు. సైన్స్ మనం చేసే ప్రతీ పనిలోను ఇమిడి ఉంటుందన్నారు. సైన్సు పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం.విజయ్‌కుమార్, సైన్స్ విభాగ అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

Departments of Life Sciences

UGC Sponsored

'FOLDSCOPE - ASSEMBLY & USE'

మాట్లాడుతున్న డాక్టర్ సీ హెచ్ తులసి, ప్రిన్సిపల్ డాక్టర్ వెలగా జోషి

## Foldscope assembly and usage workshop for Faculty members, UG and PG students at Government Arts College (A), Rajahmundry on 15.11.18



కార్యశాలలో మాట్లాడుతున్న డాక్టర్ తులసీ మస్తానమ్మ

### ఫోల్డ్‌స్కోప్‌తో పరిశోధనలపై ఆసక్తి

**దేవీచౌక్:** అతి తక్కువ ధరకు లభించే ఫోల్డ్‌స్కోప్‌ను కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులకు అందుబాటులో ఉంచడం వల్ల వారిలో పరిశోధనలపై ఆసక్తి పెరుగుతుందని గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాల జంతుశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ తులసీ మస్తానమ్మ తెలిపారు. గురువారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఫోల్డ్‌స్కోప్‌పై జాతీయ కార్యశాల నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తులసీ మస్తానమ్మ మాట్లాడుతూ కాగితంతో తయారుచేసిన ఫోల్డ్‌స్కోప్‌ను సులభంగా ఎక్కడికైనా తీసుకువెళ్లవచ్చని తెలిపారు. దీనిని సెల్‌ఫోన్ కెమెరాతో అనుసంధానించడం వల్ల మరింత ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం జువాలజీ విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ రమణేశ్వరి మాట్లాడుతూ సూక్ష్మస్థాయిలో జరిగే ప్రక్రియల అధ్యయనం వల్ల గొప్ప ఫలితాలు సాధించవచ్చున్నారు. ఫోల్డ్‌స్కోప్ అందుకు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.డేవిడ్‌కుమార్, కార్యశాల కన్వీనర్ కంద్రకుంట బాబు, లెఫ్టినెంట్ డి.రుద్ర, డాక్టర్ సునీత, శ్రీశైలశాస్త్రి, డాక్టర్ నాగేశ్వరి, తులసి, వివిధ కళాశాలలకు చెందిన సుమారు 300 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## BIOSPARK – 2018 on 20.12.18

### బయోస్పార్క్ పోటీలకు స్పందన

**గుంటూరు ఎడ్యుకేషన్:** సాంబశివపేటలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగ ఆధ్వర్యాన డిగ్రీ కళాశాలల విద్యార్థులకు గురువారం బయోస్పార్క్ పోటీల్ని నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 15 డిగ్రీ కళాశాలలకు చెందిన 120 మంది విద్యార్థులు వివిధ అంశాల్లో పోటీ పడ్డారు. బయోస్పార్క్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్. తులసి ఫోల్డ్ స్కోప్ (సూక్ష్మ మైక్రోస్కోప్) పై విద్యార్థులకు ఇక్కడ ఇచ్చారు. ఫోల్డ్‌స్కోప్ అనేది మైక్రోస్కోప్ వంటిదని, దీని విలువ అమెరికాలో ఒక డాలరు అని చెప్పారు. కంటికి కనిపించని సూక్ష్మ జీవుల్ని ఫోల్డ్‌స్కోప్ ద్వారా స్మార్ట్‌ఫోన్‌కు అనుసంధానం చేసి 1400 రెట్లు పెద్దవిగా చూడవచ్చని అన్నారు. దీని ద్వారా ఫోటోలు, వీడియోలు తీయవచ్చని పేర్కొన్నారు. ఏఎన్‌యూ రిటైర్డు రిజిస్ట్రార్ పి. గోపాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కాలానుగుణంగా సాంకేతికతను అభివృద్ధి పరచుకుని, పోటీతత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం జిల్లాస్థాయిలో నిర్వహించిన బయోస్పార్క్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ కె. వేణుగోపాలరావు, ఐక్యూఏసీ సమన్వయకర్త కె. విజయబాబు, డీఆర్సీ కన్వీనర్ జి.వి. భాస్కరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.



బయోస్పార్క్ పోటీల విజేతలతో గోపాలకృష్ణారెడ్డి, వేణుగోపాలరావు, తులసి

సాక్షి Fri, 21 December 2018
https://epaper.sakshi.com/c/35051882